


**నిజాం నిరంకుశ పాలనను కూల్చింది కమ్యూనిస్టులే**


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 14 సెప్టెంబరు , 2026 | పేజీలు : 4


# 19న 'మెగా జాబ్‌మేళా'

### మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ఈనెల 19న కోదాడలోని కెకెఆర్ రెడ్డి పాఠశాలలో భారీ మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ మేళా ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ఆదివారం ఆయన అధికారులతో వెబెక్స్ ద్వారా సమీక్షా సమావేశంలో మాట్లాడారు. పదో తరగతి పాస్ అయిన వారి నుంచి ఇంటర్, డిగ్రి, ఐటిఐ, పాలిటెక్నిక్, ఇతర ఉన్నత చదువులు పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఈ జాబ్ మేళాకు అర్హులే అని స్పష్టం చేశారు. దాదాపు 250కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని వివరించారు.



kodadmegajobmela.com వెబ్‌సైట్‌లోకి వెళ్లి నేరుగా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. నమోదు పూర్తయిన తర్వాత ప్రతి అభ్యర్థికి ప్రత్యేక క్యూఆర్ కోడ్‌తో కూడిన అక్నాలెడ్జ్‌మెంట్ వస్తుందని, ఒక్కో అభ్యర్థి గరిష్టంగా 5 కంపెనీల ఇంటర్వ్యూలకు ఎంపిక చేసుకునే అవకాశం ఉందన్నారు. జాబ్‌మేళా రోజున అభ్యర్థులు తమతోపాటు జనరేట్ అయిన అక్నాలెడ్జ్‌మెంట్ ప్రింట్‌తో సహా 5 సెట్ల బయోడేటా ప్రతిని తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. 19వ తేది ఉదయం 8 గంటల నుంచే ఎంపిక ప్రక్రియ ప్రారంభమవుతుందని, గ్రామస్థాయిలో ప్రచారం కోసం టామ్ టామ్ వేయించాలని, సామాజిక మాధ్యమాలు, వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని మండల స్థాయి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, కోదాడ శాసన సభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి, ఎస్‌పి నరసింహ, జిల్లా అధికారులు, ఆర్‌డిఓలు, మున్సిపల్ కమీషనర్లు, తహశీల్దార్లు, కంపెనీ సంబంధించిన సిఈఓ, ఎండిలు పాల్గొన్నారు.

# తల్లి కన్నా డబ్బుపైనే మక్కువ

### 30 ఏళ్లు పట్టించుకోని కుమారుడు

### తల్లి మృతితో డబ్బుల లెక్క కోసం పేచీ

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** చిన్ననాటి నుండి పెంచి పోషించిన తల్లి ప్రేమను మరిచి, సుమారు 30 ఏళ్లుగా ఆమె ఆలనా పాలనా పట్టించుకోని ఓ కుమారుడు. తల్లి మృతి చెందిన అనంతరం వచ్చి అంత్యక్రియలు నిర్వహించేందుకు ముందుకు వచ్చిన ఘటన సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. అయితే తల్లి భౌతికకాయాన్ని తన ఇంటికి తీసుకెళ్లిన అనంతరం సుమారు 30 ఏళ్ల క్రితం తల్లి ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన డబ్బుల లెక్క తేల్చాలని పట్టుబట్టడంతో వివాదం చోటుచేసుకున్నట్లు తెలిసింది. తల్లిని చిన్ననాటి నుంచి పెంచి పోషించిన బంధం కంటే, ఆమె పేరుతో ఉన్న ఆర్థిక వ్యవహారాలకే ప్రాధాన్యత ఇచ్చినట్లుగా కనిపించిన ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన గూడూరు సరోజనమ్మకు ఇద్దరు కుమారులు. కాగా 30 ఏళ్ల నుంచి తన పెద్ద కుమారుడు వెంకటేశ్వర్లు వద్ద ఉంటుంది. శనివారం సాయంత్రం 6 గంటలకు ఆమె మరణించడంతో ఆమె అంత్యక్రియలను తానే చేస్తానంటూ చిన్న కుమారుడు రవికుమార్ తన ఇంటికి తీసుకొచ్చుకున్నాడు. ఆదివారం ఉదయం బంధువులు అంతా రాగా అంత్యక్రియలు చేయకుండా తన తల్లి 30 సంవత్సరాల క్రితం రూ.4లక్షలను బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ చేసిందని ఆ డబ్బులు లెక్క తేల్చాలని వాగ్వివాదం చేశాడు. ఈ విషయంలో పెద్ద కుమారుడు వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు 30 ఏళ్లుగా ఆమెను మేమే చూసుకున్నామని డబ్బుల లెక్క ఏదైనా ఉంటే తర్వాత చూసుకుందాము ముందుగా తల్లి అంత్యక్రియలు చేయాలని చెప్పగా చిన్న కుమారుడు రవికుమార్ నిరాకరించాడు. బంధువులు సర్ది చెప్పినా వినకపోవడంతో పెద్ద కుమారుడు తానే తల్లికి అంత్యక్రియలు చేస్తానంటూ భౌతికకాయాన్ని తిరిగి పెద్ద కుమారుడు వెంకటేశ్వర్లు బంధువులు తీసుకెళ్లి సద్దల చెరువు వద్ద అంత్యక్రియలు చేపట్టారు. తల్లి అంత్యక్రియలు చేసే విషయంలో డబ్బుల దగ్గర కుమారులు వాగ్వాదం చేసుకోవడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా తల్లి వద్దకు వెళ్లకుండా తల్లిని చూడకుండా చనిపోగానే ఇప్పుడు డబ్బుల కోసం పంచాయితీ పెడుతున్న చిన్న కుమారుని తప్పుపడుతున్నారు. తల్లిదండ్రుల ప్రేమ, త్యాగాల కంటే ఆస్తులు, ఆర్థిక ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్న పరిస్థితులకు ఈ ఘటన అద్దం పడుతోంది. బంధాల కంటే ఆర్థిక ప్రయోజనాలకు పెరుగుతున్న



## ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

### మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.విఘ్నాలను తొలగించి విజయాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. వినాయక చవితి మన సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అని,గణనాథుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.వినాయక మండపాల వద్ద భక్తులు భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు.

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బుద్ధికి,జ్ఞానానికి,విజయానికి అధిపతి వినాయకుడు. మనం ఏ పని ప్రారంభించినా ఎలాంటి విఘ్నాలు కలగకుండా ఉండాలని మొదట గణపతిని పూజిస్తాము. ఆ లంబోదరుడి అనుగ్రహంతో రాష్ట్రంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో ఉండాలని, ప్రజలు ప్రారంభించే అన్ని పనుల్లో మంచి జరగాలని మంత్రి ఆ వినాయకుడిని ప్రార్థించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఈ వినాయక చవితి నవరాత్రులను ప్రజలంతా సమష్టిగా అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

### మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** విఘ్నాలకు అధిపతి అయిన వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రజలందరికి వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. ఐక్యతతో పాటు భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నవరాత్రి వేడుకలను జరుపుకోవాలని కోరారు. ఇకనుండైనా విఘ్నాలన్నీ తొలగి తెలంగాణ సమాజం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఏక దంతుడి దీవెనలతో ప్రజలంతా శాంతి సౌభ్రాతృత్వాలు వెల్లి విరిసేలా గణపతి నవరాత్రోత్సవాలు జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. వాడవాడలా తొమ్మిది రోజుల పాటు వేడుకలు నిర్వహించుకునేందుకు ఏర్పాటు చేసిన మండపాల వద్ద తగు జాగ్రత్తలు పాటిస్తూ భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు.



## వినాయక చవితికి ముస్తాబైన మండపాలు

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నేరేడుచర్ల మండలంలోని అన్ని గ్రామాల్లో గణేష్ మండపాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. మండపాలను రంగురంగుల విద్యుత్ దీపాలు, పుష్పాలు, ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్దారు. భక్తిశ్రద్దలతో గణేష్ విగ్రహాల ప్రతిష్టాపనకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. నేడు వినాయక చదవి సందర్భంగా భక్తులు ఉదయం నుంచే గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. మండపాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు భద్రత చర్యలు చేపట్టారు.

## పాఠశాలకు విరాళం



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండలంలోని దోసపహాడ్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల పూర్వ విద్యార్థి శిరస్సు నగేష్ రేణుక దంపతులు తన తండ్రి శిరస్సు గోపాల్ జ్ఞాపకార్థం రూ.50వేలు నగదు విరాళాన్ని పాఠశాల ఉపాధ్యాయులు మామిడి వెంకన్నకు ఆదివారం అందజేశారు. పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం టివి, కెమెరా కొనుగోలుకు, క్రీడా దుస్తుల పంపిణీకి, పాఠశాల ఆవరణలోని చెట్లకు రంగులు వేయడానికి నగదు అందించడం అభినందనీయమని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఒగ్గు సైదమ్మ లింగయ్య, ఉపసర్పంచ్ వరికొప్పుల రాము, ఎల్లముల జగన్, మేకల నాగరాజు, కుంచం వెంకన్న పాల్గొన్నారు.

## మాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** ఉస్మానియా యూనివర్సిటి నుండి గౌరవ డాక్టరేట్ పొందిన డాక్టర్ మామిడి అంజయ్య మహారాజ్‌ను సూర్యాపేట జిల్లా మాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పెన్‌పహాడ్ మండలం అనంతారం గ్రామానికి చెందిన మామిడి అంజయ్య పోలీస్ చట్టాలు తెలుగు అనువాదం అనే అంశంపై ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఈ గౌరవ డాక్టరేట్ సాధించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఇంచార్జి రాజన్ మహారాజ్ మాట్లాడుతూ అంజయ్య సాధించిన ఈ విజయం అనంతారం గ్రామానికే కాకుండా మొత్తం సూర్యాపేట జిల్లాకు ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సైదులు మహారాజ్, నాగేంద్రబాబు మహారాజ్, సాయిరాం మహారాజ్, బిసి జెఏసి నాయకులు నిరంజన్ యాదవ్, ఉపేందర్ ముదిరాజ్ పాల్గొన్నారు.



## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



**ప్రజాపక్షం/నకిరేకల్ :** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని ప్రజాగాయని,ఉద్దీపన వైస్ చైర్మెన్ వేముల పుష్ప పేర్కొన్నారు.ఆదివారం స్థానిక లక్ష్మీనారాయణ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ట్రస్మా ఆధ్వర్యంలో ప్రయివేటు పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే మహోన్నత శక్తి ఒక్క ఉపాధ్యాయులకే ఉందన్నారు. మండల విద్యాధికారి మేకల నాగయ్య మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యారంగంలో వస్తున్న ఆధునిక మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధనా పద్ధతులను మెరుగుపరుచుకొని విద్యార్థులకు సన్మార్గం చూపాలన్నారు.ట్రస్మా రాష్ట్ర గౌరవాధ్యక్షులు కందాల పాపిరెడ్డి,జిల్లా అధ్యక్షులు కోటి శ్రీనివాసులుమండల శాఖ అధ్యక్షులు ఎర్ర శంభులింగారెడ్డి మాట్లాడుతూ ప్రయివేటు విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న పలు సవాళ్లను ప్రస్తావిస్తూ,కార్పొరేట్ విద్యా వ్యవస్థ వైఖరిపై సమగ్ర సమీక్ష అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా గౌరవ మండల అధ్యక్షులు మారుపాక నర్సయ్య,ప్రధాన కార్యదర్శి బి.కన్నయ్య గౌడ్, సహాయ కార్యదర్శి జి.శంకర్,కోశాధికారి తుడి కృష్ణ,ప్రతినిధులు నాగరాజు,లోకసాని సరిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెగించి పోరాడైనా బుల్లెట్ ట్రైన్ సాధించుకుంటాం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** బుల్లెట్ ట్రైన్ సాధించేందుకు ఎన్ని కష్టాలు వచ్చినా తెగించి పోరాడి సాధించుకుంటామని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి అన్నారు. బుల్లెట్ ట్రైన్ సాధన రిలే నిరాహార దీక్షలు 31వ రోజు అఖిలభారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం దీక్షలో పాల్గొనగా నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన బుల్లెట్ ట్రైన్ జాతీయ రహదారి 65 మీదుగా వెళ్లేందుకు ప్రతిపాదనలు ఉన్నప్పటికి రియల్ ఎస్టేట్ దందా కొరకు బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ మార్చే ప్రయత్నం చేస్తున్న కుట్రలను తిప్పికొడతామన్నారు. బుల్లెట్ ట్రైన్ సాధనలు సూర్యాపేట పట్టణమే కాకుండా జిల్లా ప్రజలు ఐకమత్యంగా ఉద్యమంలో భాగస్వాములు అవుతున్నారని అన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని తలపించే విధంగా బుల్లెట్ ట్రైన్ ఉద్యమం కొనసాగుతుందన్నారు. దీక్షలో అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు మందారి డేవిడ్ కుమార్, అలుగుబెల్లి వెంకట్‌రెడ్డి, కునుకుంట్ల సైదులు, మధుసూదన్ రెడ్డి, దాసరి శ్రీనివాస్, కొండేటి సంజీవరెడ్డి తదితరులు కూర్చోగా పోలీస్ సంఘం నాయకులు గాలి శ్రీనివాస్, పెండెం కృష్ణ, కన్వీనర్ ఆరుట్ల జానకిరెడ్డి, ధర్మార్జున్, భూపతి రాములు, చల్లమల్ల నరసింహ తదితరులు సంఘీభావం పాల్గొన్నారు.

## ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** చౌటుప్పల్‌లో జాతీయ రహదారి65పై నిర్మిస్తున్న ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సిపిఎం మునిసిపాలిటీ కార్యదర్శి గోశిక కర్ణాకర్ డిమాండ్ చేశారు.నిర్మాణ పనులను ఆదివారం సిపిఎం బృందం పరిశీలించి అనంతరం నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారిపై బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆరోపించారు.ప్రజలు,ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.బిసి కాలనీ నుండి మునిసిపల్ కార్యాలయానికి,ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళాలంటే వలిగొండ క్రాస్ రోడ్డుకు వెళ్ళి తిరిగి రావాల్సి వస్తుందని అన్నారు.కాలేజిలకు వచ్చే విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.రోడ్డు దాటే ప్రయాణికులు ప్రమాదాల భారీన పడుతూ క్షతగాత్రులు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా రాంనగర్,కోర్టు వైపు వెళ్ళడానికి భాస్కర్ థియేటర్ ఎదురుగా రాకపోకల కోసం బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేశారు.మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి జోక్యం చేసుకుని పనులను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి.పాషా,నాయకులు బండారు నర్సింహ్మా,బత్తుల దాసు,ఆకుల ధర్మయ్య,కందగట్ల ఆనంద్,ఉష్కాగుల శ్రీను,ఎండి.రేష్మ,పర్నె ధర్మారెడ్డి,మొగుదాల రాములు,చంద్రయ్య,బొడ్డు రాజు,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకం



**ప్రజాపక్షం/నకిరేకల్ :** సమాజనిర్మాణంలో ఉపాధ్యాయులు,జర్నలిస్టులు,ఇంజనీర్ల పాత్ర అత్యంత కీలకమైనదని లయన్స్ క్లబ్ బిడిజి డాక్టర్ వై. మోహన్ రెడ్డి కొనియాడారు.ఆదివారం స్థానిక లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమం లో లయన్స్ క్లబ్,నవ్య క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, జర్నలిస్టులు,ఇంజనీర్లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యనందించి భావి భారత పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులు,నిజాన్ని నిర్భయంగా సమాజానికి అందిస్తూ ప్రజాస్వామ్య రక్షణకు నిలిచే జర్నలిస్టులు,ఆధునిక సమాజ పురోగతికి సాంకేతిక పునాదులు వేసే ఇంజనీర్లు సమాజానికి మూడు ముఖ్యమైన స్తంభాలని పేర్కొన్నారు. సమాజ హితం కోసం నిరంతరం శ్రమించే వీరి సేవలను గుర్తించి గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎన్. సూర్యచందర్ రావు,నవ్య క్లబ్ అధ్యక్షురాలు డి.పద్మజ,లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎన్.రామ్మోహన్ రావు,డి.సూర్య కుమార్,యల్లపు రెడ్డి యాదగిరి రెడ్డి,కందాల నారాయణరెడ్డి,ఎర్ర శంభులింగారెడ్డి,నారాయణరెడ్డి,ఎస్ వెంకటేశ్వరరావు,వెంకట్ రెడ్డి,జర్నలిస్టులు,ఇంజనీర్లు పాల్గొన్నారు.



## మట్టి విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందస్తు చర్యలు తీసుకుంటేనే భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్‌ను అందించగలమని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మట్టి వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆమె భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పండుగను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ ప్రణయ్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ వెలుగు వెంకన్న, కౌన్సిలర్లు జ్యోతి శ్రీవిద్య, కరుణాకర్, పోలగాని మాధవి కృష్ణ, రాపర్తి భవాని శ్రీనివాస్, హేమ సతీష్ పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణకే మట్టి వినాయకులు



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుల విగ్రహాలు వాడడం మంచిదని పలు సంక్షేమ సంఘం సభ్యులు అన్నారు.చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో భారత్ సేవా సహకార ఫోరం,తెలంగాణ బ్రహ్మణ సంక్షేమ సంఘం,లయన్స్ క్లబ్, యజ్ఞ పౌండేషన్ ఆధ్వర్యంలో వేరువేరుగా మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మణ సంక్షేమ సంఘం చైర్మన్ బసవరాజు శ్రీనివాస్, రామాలయం చైర్మన్ బొబ్బిళ్ళ మురళి,మాజీ వైస్ ఎంపిపి బొంగు జంగ య్య, పెద్దగోని రమేష్,యాట మహేందర్,నల్ల భూమిక, ఉదయ్,హరినాథ్,సుభాష్,మహేష్ పాల్గొన్నారు.

## వినియోగదారుల మన్ననలు పొందేలా సేవలందించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** వినియోగదారుల మన్ననలు పొందేలా సేవలందించాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది అన్నారు. ఆదివారం మండలంలోని ఎంజినగర్ తండ జాతీయ రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన ఏఎన్ఆర్ ఫిల్టర్ కేఫ్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. స్థానికంగా నూతన వ్యాపారాలు ప్రారంభించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు అభివృద్ధికి కూడా దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా వారు కేఫ్ నిర్వాహకులు దేవరకొండ సాయికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కొండపల్లి దిలీప్‌రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, నాయకులు ముస్కు రామచంద్రారెడ్డి, ఎలిమినేటి అభినయ్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, ఆలేటి మాణిక్యం, సుజిత్ రెడ్డి, రాము నాయక్, శ్రీను పాల్గొన్నారు.





## సర్ ప్రక్రియ ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన సర్ ప్రక్రియకు సంబంధించి స్పెషల్ క్యాంపెన్ డే లో భాగంగా దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల అధికారిని, సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్‌తీయాన్ మావి కొండమల్లేపల్లి, గుమ్మడవెల్లి పోలింగ్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బూత్ లెవల్ అధికారులను వివరాలు అడిగి పెండింగ్ నోటీసులు, హియరింగ్ ప్రక్రియలు, ఫోటో అప్‌లోడ్ తదితర అంశాలపై ఆదేశాలు ఇచ్చారు. నోటీస్ ప్రక్రియలో ఏమైన ఇబ్బందులు ఉన్నాయ అని అడిగి తెలుసుకున్నారు. సబ్ కలెక్టర్ వెంట ఎలక్షన్ డిప్యూటి తహాశీల్దార్ ప్రశాంత్, ఎలక్షన్ సూపర్‌వైజర్ ఆర్ఐ ఓర్సు శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు శ్రీనివాస్ ఉన్నారు.

## డిసిసి అధ్యక్షుడిని కలిసిన ఎన్ఎస్‌యుఐ నాయకుడు



**ప్రజాపక్షం/నలగొండ టౌన్:** నల్లగొండ డీసీసీ అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత ని శనివారం ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు అంజన్ కుమార్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా జిల్లాలో విద్యార్థుల సమస్యలు,యువత ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యార్థి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడం తదితర అంశాలపై చర్చించారు.ఈసందర్భంగా అంజన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎన్ఎస్‌యు ఐ కృషి చేస్తుందని తెలిపారు.విద్యార్థులు,యువతకు అండగా ఉంటూ వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యదర్శి బైరు ప్రసాద్ గౌడ్,దుర్గం జగదీష్,నిఖిల్,సాయి,రావుల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/నకిరేకల్:** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం నకిరేకల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నైజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రాంతానికి విముక్తి లభించిన సెప్టెంబర్ 17వ తేదీని జాతీయ పండుగలా అధికారికంగా జరుపుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు నకిరేకంటి మొగులయ్య,మండల వెంకన్న,బుడిగే సైదులు,గ్రరె మురళీ మోహన్,కారింగుల యాదగిరి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## డిజిటల్ మాయలో మసకబారుతున్న విజ్ఞాన దీపాలు

**చేతిలో సెల్ ఫోన్....దూరమైన పుస్తకం..**





**ప్రజాపక్షం/నందికొండ:** ఐదు దశాబ్దాలకు పైన చరిత్ర కలిగిన నాగార్జునసాగర్ గ్రంథాలయం ఒకప్పుడు విద్యార్థులు,నిరుద్యోగ యువతతో కిక్కిరిసిపోయేది. గతంలో గ్రేడ్1గ్రంథాలయంగా గుర్తింపు పొందిన ఇది,అనంతరం గ్రేడ్2కు మారింది.కాలక్రమేణా డిజిటల్ సాంకేతికత విస్తరించడంతో పుస్తకాల పట్ల ఆసక్తి తగ్గి, నేడు పాఠకులు లేక గ్రంథాలయం వెలవెలబోతున్న పరిస్థితి కనిపిస్తోంది.ఒకప్పుడు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు ఈగ్రంథాలయం విజ్ఞాన కేంద్రంగా ఉండేది.పుస్తకాలు కొనుగోలు చేయలేని ఎంతోమంది యువత ఇక్కడ చదివి తమ లక్ష్యాలను చేరుకున్నారు. అనేకమంది నిరుద్యోగులకు ఉద్యోగాల బాట చూపిన ఈ గ్రంథాలయం, ఎంతోమంది జీవితాలకు దిశానిర్దేశం చేసింది. నేడు స్మార్ట్‌ఫోన్‌లు, సోషల్ మీడియా, యూట్యూబ్, డిజిటల్ సమాచారం అందుబాటులోకి రావడంతో యువత గ్రంథాలయాలకు దూరమవుతోంది. సమాచారం అరచేతిలోకి వచ్చినా,పుస్తకం అందించే ఏకాగ్రత,లోతైన అవగాహన,ఆలోచనా శక్తిని ఏస్క్రీన్ పూర్తిగా భర్తీ చేయలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.అల్మారాల్లో వేలాది పుస్తకాలు ఉన్నా వాటిని చదివే పాఠకులు తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రంథాలయాలను ఆధునికీకరించి,పోటీ పరీక్షల పుస్తకాలు,డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు, విద్యార్థులను ఆకర్షించే కార్యక్రమాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.డిజిటల్ యుగం ఎంత వేగంగా ముందుకు సాగినా,పుస్తకం మనిషి ఆలోచనకు ఇచ్చే లోతుకు ప్రత్యామ్నాయం లేదు. ఒకప్పుడు జీవితాలకు మార్గం చూపిన విజ్ఞాన మందిరాలు నేడు తలుపులు తెరిచి పాఠకుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి రావడం సమాజానికి ఆలోచించాల్సిన విషయం. గ్రంథాలయాలను మళ్లీ పాఠకులతో నింపడం అంటే కేవలం ఒక భవనాన్ని కాపాడుకోవడం కాదు...ఒక తరం విజ్ఞాన భవిష్యత్తును కాపాడుకోవడమే.

## గణేష్ మంటపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం గణేస్ నవరాత్రులను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు తగు జాగ్రత్తలను తీసుకోవాలని మండల ఏఈ అంబాల నర్సింహులు సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వహకులు మండపాలను విద్యుత్ లైన్ల కింద, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద మండపాలను ఏర్పాటు చేయవద్దని, మండపాల వద్ద ఈఎల్‌సిబి మరియు అవసరమైన ఎంసిబిలను ఏర్పాటు చేసుకోవాలని, మండపాలకు నైపుణ్యమైన ఎలక్ట్రీషియన్లతో వైరింగ్ చేయించుకోవాలని, వైరింగ్‌లో జాయింట్లు లేకుండా చూసుకోవాలని, విద్యుత్ వైర్లు ఇనుప పైపులకు తగలకుండా చూసుకోవాలని, ఎర్తింగ్ ఉన్న త్రీపిన్ ప్లగ్‌లను వాడాలని, తడి చేతులతో స్విచ్‌లను, స్విచ్ బోర్లును ముట్టుకోకుండా చూడాలని, పిల్లల భద్రత కోసం స్విచ్ బోర్డులను తగిన ఎత్తులో ఏర్పాటు చేయాలని,ప్రతి మండపం వద్ద సంబంధిత ఏరియా లైన్‌మెన్, ఏఎల్ఎం, జేఎల్ఎం ఫోన్ నెంబర్లు రాయాలని సూచించారు.

## ప్రమాదకరంగా మూల మలుపులు...నిత్యం ప్రమాదాలు





**ప్రజాపక్షం/త్రిపురారం:** మండలంలోని ప్రధాన రహదారులతో పాటు లింకు రోడ్లు,తండాలకువెళ్లే రహదారులకు మూల మలుపులు ఉండటంతో వాహనదారులు నాన్న అవస్థలు పడుతున్నారు.కొన్ని మూల మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనబడకపోవడంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రధానంగా మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్ నుంచి అడవి దేవులపల్లి, బెజికల్ రోడ్డు మూల మలుపుల వద్ద త్రిపురారం వెళ్లే గ్రామపంచాయతీ దగ్గర,మసీదు వద్ద,అతి ప్రమాదకరంగా ఉన్నాయి. అలాగే పెద్దదేవులపల్లి లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద,నీలాయగూడెం గ్రామంలో దగ్గర ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఉద యం సాయంత్రం సమయంలో పాఠశాలల వేళ లో రద్దీఎక్కువగా ఉండటం వల్ల పాఠశాల బస్సులకు కూడా ప్రమాదం పొంచి ఉండటంవల్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అదేవిధం గా కంపసాగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఆదర్శ పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాలలు డబుల్ రోడ్డు కు అతి సమీపంలో ఉండటంవల్ల విద్యార్థులు రోడ్డు దాటడానికి ఇబ్బందులు పడుతున్నారని రోడ్డు ఇరువైపులా వాహనాల వేగం తగ్గించడానికి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుచున్నారు.పలు రహదారులలో ఉన్న లో లెవెల్ బ్రిడ్జిల వల్ల ఇబ్బందులు పడుతున్నందున లో లెవెల్ బిడ్జిల్ల ఎత్తు పెంచి డివైడర్లు ఏర్పా టు చేసే విధంగాఅధికారులు ప్రజా ప్రతినిధులు చర్య లు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలో భాగంగా మండల వ్యా ప్తంగా గ్రామాలలో అతి ప్రమాదకరంగా ఉన్న మూల మలుపులను గుర్తించి ఆర్ అండ్ బి శాఖ ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బిజెపి జిల్లా నాయకులు తూముల సాయి ప్రసాద్ అన్నారు. వినాచక చవితి పండుగను పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో వివిధ గ్రామాల ఉత్సవ కమిటిలకు 15 పెద్ద మట్టి వినాయక విగ్రహాలను ఆయన పంపిణీ చేశారు. నాయకులు ఒగ్గు వినోద్, ఒగ్గు పరమేష్, ముఖ్య నాయకులు, వివిధ గ్రామాల ఉత్సవ కమిటి ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పర్యావరణం మా హితం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా మిర్యాలగూడ రూరల్ మండలం అవంతీపురం గ్రామంలోని శ్రీ ఛత్రపతి శివాజీ గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గత నాలుగేళ్లుగా ప్రకృతి, పర్యావరణంపై ప్రేమతో మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కమిటీ సభ్యులు లింగంపల్లి రవి, పొడిశెట్టి వీరయ్యల స్ఫూర్తితో ఈసారి గ్రామంలో మూడు ప్రాంతాల్లో మట్టి గణపయ్య విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించేందుకు గ్రామస్థులు ముందుకు రావడం విశేషం. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ) విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను ఉపయోగించడం ద్వారా ప్రకృతి పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నామని వారు తెలిపారు.

## ఆర్. కృష్ణయ్య జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** బీసీల కోసం నిరంతరం పోరాటం చేసిన యోధుడు ఆర్. కృష్ణయ్య అని, బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మిర్యాల యాదగిరి,జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీ నారాయణ పేర్కొన్నారు.రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య జన్మదిన వేడుకల సందర్భంగా శనివారం నల్లగొండ పట్టణంలోని పెద్ద గడియారం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ ఉద్యోగుల సంఘం,బీసీటీయూఉపాధ్యాయుల సంఘం,యువజన సంఘం,మహిళా సంఘం,విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేముల ఎల్లయ్య,దళిత కవి గుండు వెంకటేశ్వర్లు,కూరెళ్ల విజయ్ కుమార్,మామిడి పద్మ,జేరిపోతుల రమేష్ గౌడ్,పుట్ట ఎంకన్న, గిరితిరందాస్ రామదాస్ పాల్గొన్నారు.

## వెంకన్న మూడ్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్



**ప్రజాపక్షం/కోదాడ (మోతె) :** మోతె మండలం రాఘవాపురం ఎక్స్‌రోడ్డు తండాకు చెందిన వెంకన్న మూడ్‌కు ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటి నుండి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో పిహెచ్‌డి పూర్తి చేయడంతో డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటిలో నిర్వహించిన స్నాతకోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఉస్మానియా యూనివర్సిటి ఛాన్సలర్ చేతుల మీదుగా డాక్టరేట్‌ను అందుకున్నట్లు తెలిపారు. తన విజయానికి కుటుంబ సభ్యుల నిరంతర ప్రోత్సాహం, స్నేహితులు, సహచరులు, శ్రేయోభిలాషుల ప్రేరణ, సహకారమే ప్రధాన కారణమన్నారు. అనంతరం పలువురు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని చౌటుప్పల్ షాదీఖానా చైర్మన్ షేక్ కరీం కోరారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడిన వ్యక్తి అని,నిరంతరం ప్రజల మధ్య ఉంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.సిఎం రెవంత్‌రెడ్డి,కాంగ్రెస్ అధిష్ఠానం రాజగోపాల్‌రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.



## ఇది మనుషులు తాగే నీరేనా?

**ప్రజాపక్షం/నేరేడుగొమ్ము;** నల్గొండ జిల్లా నేరేడు గొమ్ము మండలంలోని మిషన్ భగీరథ తాగు నీరు సరఫరా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. సుమారు 15 రోజులకు ఒకసారి నీరు వస్తున్నా వచ్చిన నీరు మాత్రం మట్టి, బురదతో కలిసి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మట్టి, బురద తో వచ్చే నీటిని తాగుడు దేవుడేరుగు కనీసం వాడుకోవడానికి కూడా పనికి రాకుండా ఉన్నాయని తక్షణమే అధికారులు స్పందించి పైప్‌లైన్‌ను సరిచేసి శుభ్రమైన నీటిని అందించాలని ప్రజలు కోరుతున్నారు.

## మట్టి గణపతుల పంపిణీ




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పర్యావరణ హితం మట్టి గణపతులని వినాయక చవితికి మట్టి విగ్రహాలనే పూజించాలని పోచంపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముస్కూరి నర్సింహా అన్నారు. పట్టణ కేంద్రంలో ఆదివారం ఆ సంఘం నాయకులు మట్టి గణపతులను పంపిణీ చేశారు. సెక్రటరి రాపోలు వేణు, కోశాధికారి నర్సింహా, రమేష్, బాలరాజు పాల్గొన్నారు.

## ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** సీతారాం ఏచూరి జీవితాంతం కార్మికులు,కర్షకులు, పేదల హక్కుల కోసం పోరాడారని,లౌకిక,ప్రజాస్వామ్య,సామాజిక న్యాయం కోసం సీతారాం ఏచూరి చేసిన కృషి చిరస్మరణీయమని సిపిఐ(ఎం)మండల కార్యదర్శి చింతపల్లి బయ్యన్న అన్నారు. సిపిఐ(ఎం) అఖిలభారత మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ద్వితీయ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని నర్రా రాఘవరెడ్డి భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకు పెద్దులు,కుమ్మరి శంకర్,కొప్పు శ్రవణ్,ఆమనగంటి ఐలయ్య,దండు రవి,అర్థం శ్రీను పాల్గొన్నారు.

## విమోచన దినంగా పాటించాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** సెప్టెంబర్ 17ను విమోచన దినంగా ప్రకటించి అధికారికంగా నిర్వహించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదగోని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.శనివారం నల్లగొండలోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం కూడా సెప్టెంబర్ 17ను విమోచన దినంగా ప్రకటించలేదని,ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా విమోచన దినంగా ప్రకటించడం లేదని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి,పాలకూరి రవి గౌడ్,పాతేపాక లింగస్వామి, యానాల కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.



## వారం రోజుల్లో రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఖాయం



**ప్రజాపక్షం/మునుగోడు:** వినాయకుని కృపతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఖాయమని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీబీ మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఆదివారం మునుగోడు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లోని ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలు వివరించాలన్నారు. ఈ ప్రాంతానికి నీళ్లు రాకుండా నాగర్ కర్నూల్ జిల్లాలో బీఆర్ఎస్ నాయకులు దీక్షలు చేస్తూ అడ్డుపడటం దౌర్భాగ్యమన్నారు.సోషల్ మీడియాలో కాంగ్రెస్ కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చండూర్ మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ,కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు బీమనపల్లి సైదులు,బ్లాక్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి,సర్పంచులు గోపగోని పాపయ్య గౌడ్, అద్దంకి రామలింగయ్య,ఏర్పుల మోహన్,దాసరి గోవర్ధన్,కదిరె లింగయ్య,మాల్గ శ్రీను,జీడిమడ్ల నిర్మల, సైదులు పాల్గొన్నారు.

## కుమ్మరి సంఘం నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం సమావేశం మండల కేంద్రంలోని ఎంబిఆర్ ఫంక్షన్‌లో ఆదివారం నిర్వహించారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు గొట్టం సంజీవ రావు, మాసంపల్లి సైదులు ఆధ్వర్యంలో రాష్ట్ర వర్కింగ్ కమిటి అధ్యక్షులు ఏడుకొండల వెంకటేశ్వర్లు, జిల్లా కన్వీనర్ సలికంటి శ్రీనివాస్ లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. మండలంలోని 29 గ్రామాల్లో గ్రామ కమిటిలను ఏర్పాటు చేసిన అనంతరం గ్రామ కమిటిల ప్రతినిధుల సమక్షంలో మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కొలిపాక శ్రీను, ప్రధాన కార్యదర్శిగా ఖమ్మంపాటి జానకిరాములు, కోశాధికారిగా కొలిపాక కృష్ణ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కడారు వెంకటేశ్వర్లు, గుమ్మిడెల్లి రాములు, జానకిరాములు, ప్రచార కార్యదర్శులుగా సలికంటి ప్రసాద్, సలికంటి నరేష్, మధు ఎన్నికయ్యారు. మహిళ విభాగం మండల అధ్యక్షురాలుగా కొలపాక మంగమ్మ, ప్రధాన కార్యదర్శిగా మడిపడి స్వప్న, యువజన విభాగం అధ్యక్షుడిగా కానుక విజయ్, ప్రధాన కార్యదర్శిగా కోట సతీష్, సహాయ కార్యదర్శులుగా మామిడి వీరబాబు, గుమ్మడెల్లి కరుణాకర్, ప్రచార కార్యదర్శిగా కడారు హరిష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటి సభ్యులు మాట్లాడుతూ కుమ్మరుల సంక్షేమం, హక్కుల సాధన కోసం పోరాడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కుమ్మరులు పాల్గొన్నారు.

## వైజాగ్ కాలనీలో యువకుడు గల్లంతు...

### అధికారుల నిర్లక్ష్యం పై విమర్శలు
### పర్యాటక కేంద్రంలో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు...ప్రమాదాలపై చర్యలు ఎక్కడ?

**ప్రజాపక్షం/నేరేడుగొమ్ము;** నల్లగొండ జిల్లా నేరేడు గొమ్ము మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం అయిన వైజాగ్ కాలనీలో మద్యం మత్తు యువత ప్రాణాలకు ముప్పుగా మారుతున్నదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్ విస్తరించిఉన్న ఈ ప్రాంతానికి వారాంతాల్లో తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుండి పర్యాటకులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. పర్యాటకుల సౌకర్యార్థం స్థానికులు చేపల ఫ్రై, చేపల కరీ, రొట్టెలు తదితర వంటకాలను అందిస్తున్నారు. అయితే పర్యాటక కేంద్రం పేరుతో ఇక్కడ మద్యం విక్రయాలు విచ్చలవిడిగా సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మద్యం మత్తులో నీటిలోకి...కుటుంబాల్లో విషాదం

వైజాగ్ కాలనీకి వచ్చే కొందరు పర్యాటకులు మద్యం సేవించి నీటి లోతును అంచనా వేయకుండా బ్యాక్‌వాటర్‌లోకి దిగుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ క్రమంలో ప్రమాదాలు చోటుచేసుకుని పలువురు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరదాగా గడపడానికి వచ్చిన వారు విగతజీవులుగా మారడంతో వారి కుటుంబ సభ్యులకు తీరని శోకం మిగులుతున్నదని పేర్కొంటున్నారు.

మల్కాజ్‌గిరికి చెందిన యువకుడు శ్రీకాంత్ గల్లంతు...ఆదివారం వైజాగ్ కాలనీలో హైదరాబాద్ మల్కాజిగిరికిచెందిన గిరిల్లా శ్రీకాంత్(26) తన తోటి మిత్రుల ముందు నీటిలో మునిగి గల్లంతైనట్లు సమాచారం. విషయం తెలుసుకున్న నేరేడుగొమ్ము ఎస్ఐ నాగేంద్రబాబు ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. యువకుడి ఆచూకి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదాలు జరుగుతున్నా చర్యలు ఏవి అని వైజాగ్ కాలనీలో ప్రతి ఏడాది ప్రమాదాలు జరుగుతున్నప్పటికి సంబంధిత అధికారులు శాశ్వత పరిష్కారం చూపడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మద్యం విక్రయాలపై ఎక్సైజ్ శాఖ పర్యవేక్షణ లోపించిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పర్యాటకుల భద్రతను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. వైజాగ్ కాలనీలో మద్యం విక్రయాలపై కఠిన నిఘా ఏర్పాటు చేయాలని, మద్యం సేవించి నీటిలోకి దిగకుండా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. గజ ఈతగాళ్లు, రక్షణ సిబ్బందిని అందుబాటులోకి ఉంచడంతో పాటు ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి పర్యటకుల భద్రతకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మరో కుటుంబంలో విషాదం చోటు చేసుకోకుండా అధికారులు తక్షణమే స్పందించాలని కోరుతున్నారు.





## పేద విద్యార్థుల ఆశాకిరణం ఆర్. కృష్ణయ్య

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** బీసీల సంక్షేమం కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని పోరాటం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ పేద విద్యార్థులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆర్.కృష్ణయ్య చేసిన పోరాటాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్నాటి యాదగిరి,చిలకరాజు సతీష్ కుమార్,బక్కతట్ల వెంకన్న యాదవ్, కార్యంగ నరేష్ గౌడ్,కొంపల్లి రామన్న గౌడ్,మార్గం సతీష్ కుమార్,గడగోజు విజయ్ చారి,గుంటు శ్రీనివాసు,బత్తుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మధుయాష్కి గౌడ్‌కు సన్మానం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్‌పర్సన్‌గా నియమితులైన మాజీ పార్లమెంట్ సభ్యుడు మధుయాష్కిగౌడ్‌ను నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ పోలగాని వెంకటేష్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం హైదరాబాదులో ఆయనను కలిసి శాలువాతో పాటు పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ స్థాయిలో కీలకమైన బాధ్యతలు చేపట్టినందుకు ఆనందం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి, వృత్తినిపుణులను కాంగ్రెస్ వైపు ఆకర్షించడానికి ఈ నియామకం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సంస్థాగతంగా మరిన్ని కీలక కార్యక్రమాలు చేపట్టి ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పగిడి జీడయ్యయాదవ్, మాజీ సర్పంచ్ శీలం శ్రీను, సీనియర్ నాయకుడు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలను వాడుదాం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** వినాయక చవితిని ప్రతి ఒక్కరు భక్తి శ్రద్దలతో జరుపుకోవడమే కాకుండా మట్టి విగ్రహాలను పూజించాలని తద్వారా వాటిని నిమజ్జనం చేయడం వల్ల ఆ మట్టి నీళ్లలో కరిగి పర్యావరణ పరిరక్షణ కు దోహధపడుతుందని టూ టౌన్ సిఐ ఆది రెడ్డి అన్నారు.కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీచరణ్ ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం మట్టి వినాయక విగ్రహాలు నాణ్యమైన జ్యూట్ బ్యాగు,వ్రత పుస్తకం ఉచింత గా పంపిణి చేయడం జరుగుతుందని, అందులో భాగంగా నల్లగొండలో పంపిణి చేయడం జరిగిందని,పట్టణ ప్రజలు మట్టి విగ్రహాలు ప్రతిష్టించుకొని సుఖ సంతోషాలతో,భక్తి శ్రద్దలతో వినాయక ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కస్తూరి ఫౌండేషన్ సభ్యులు సాగర్ల లింగయ్య, మహేష్,రామకృష్ణ,జహంగీర్ పిన్నింటి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

